# ఈవారం కథ

సాయంసంధ్య వేళ చాలీచాలని తక్కువరకం సిల్కు చీరతో వంపుసొంపులు కొట్టవచ్చినట్టు కనిపించేలా అర్ధనగ్నంగా సింగారించి, ముఖానికి దట్టంగా పౌడరద్ది, ఘాటైన చవకరకం సెంటు పూసుకుని, తెచ్చిపెట్టుకున్న తళుకు బెళుకులు ఎరపెట్టి విటులకోసం ఎదురుచూస్తున్న వేశ్యలా వుంది బజారు. కొనలేని వాడి దారిద్ర్యాన్ని వెక్కిరిస్తున్నట్టు అద్దాల షోకేసుల్లో మిలమిలా మెరుస్తూన్న ఖరీదైన వస్తువుల వంక చూస్తూ నడుస్తున్న భరద్వాజ ఆ షాపుకి ఎదురుగా కొంచెం దూరంగా ఆగాడు. అపుడే వేసిన మెర్క్యురీ లైట్ల కాంతిలో, మెట్లమీద నుండి షాపు లోపలి వరకు పరచిన ఎర్ర తివాచీతో రాజదర్బార్‌లా వుంది



# ఉత్తుత్తి మనుష్యులు

## డి. ఆర్. ఇంద్ర

ఆ మహావీర్ షూస్ షాపు..

భరద్వాజ ఆ షాపులోకి ఎప్పుడూ అడుగుపెట్టలేదు – అలా కొంచెం దూరం నుంచి చూడడం తప్ప. ఆ సమయంలో ఆ షాపులో సేల్స్‌మేన్ శాస్త్రి – తన కొడుకు వెంకటనాగసుబ్రహ్మణ్యశాస్త్రి చాలా బిజీగా వుంటూ కన్పిస్తాడు. కస్టమర్స్‌కి కావలసిన చెప్పలు, బూట్లు, హైహీల్స్, రాక్స్‌లోంచి తీసి, వాళ్ళ కాళ్ళకి తొడగటం, అవి వదులైనా లేక బిగుతైనా మార్చడం, వాటి క్వాలిటీ గురించి వచ్చుచెప్పి వాటిని కొనిపించడం సేల్స్‌మేన్‌గా శాస్త్రి డ్యూటీ. ఆ డ్యూటీ నిర్వహణలో తన కొడుకు ఎవరెవరి కాళ్లో పట్టుకుని పాదరక్షలు తొడగటం చూస్తూంటే భరద్వాజకు బాల్యస్మృతులేవో గుర్తుకొస్తాయి.

తనకి పన్నెండేళ్ళపుడు వోసారి ఇపుడు తన కొడుకు చేస్తూన్న పనే – మరొకరి కాళ్ళు పట్టుకుని జోడు తొడిగినందుకు ఆరోజు పలుపు తాడుతో తన వీపు తట్లు తేలింది. ఇపుడే పని తన కొడుకు జీవనాధారం! ఈమధ్య సాయంకాలాలు అవుడవుడు బజారుకొచ్చి ఆ షాపు ముందాగి కాసేపలా చూడటం తనకో అలవాటైంది. ఆ షాపుతో ప్రత్యక్షంగా తనకేమీ సంబంధం లేకపోయినా అజ్ఞాతంగా తన జీవితంతో ఏదో లింకు ఉందనిపిస్తుంది.

ఆ మహావీర్‌షాపు ప్రొప్రయిటర్ వీరయ్య – ఒకప్పుడు వీరిగాడు – ఆ ఊరి సంతపేటలోని చింతచెట్టు క్రింద తండ్రితో కూర్చుని చెప్పలు కుట్టుకునే మాదిగ వీరిగాడు తన ఈడువాడే. మాలమాదిగలు సవర్ణుల పిల్లల బడిలో ప్రవేశించడం నిషేధం కాబట్టి వీరిగాడు చదువుకి నోచుకోలేదు. కోనసీమ ముఖద్వారం దగ్గరనున్న ఆ పెద్ద పల్లెటూళ్లోని ఆ ఊరి జనాలకి వీరిగాడు, వాడి బాబు చేసిచ్చే చెప్పలే గతి. కోరిన వద్ధతుల్లో కొత్త చెప్పలు తయారు చేయడం, పాతవి క్షణాల్లో రిపేరు చేసివ్వడంలో వీరిగాడు త్వరలోనే తండ్రిని మించిపోయాడు.

తన తాత సోమయాజులు వోసారి తన తెగిపోయిన చెప్పలు కుట్టించుకురమ్మని తనకి పురమాయించాడు. అపుడు వీరిగాడొకడే ఆ చెట్టుక్రింద పని చేసుకుంటున్నాడు. వాడు తెగిపోయిన తన తాతగారి చెప్పల్ని ఒకసారి పరీక్షించి, పాడైపోయిన తోలు ముక్కని పదునైన పరికరంతో కోసిపారేసి, కొత్త తోలుముక్కని అతికి ఆరుతో చకచకా ఏకాగ్రతతో కుడుతూంటే తను ఆ పరికరాల వంక, లాఘవంగా కదులుతూన్న వాడి వేళ్లవంక చూస్తున్నాడు. తనకీ ఆ పరికరాలు ఉపయోగించి రెండో చెప్పని రిపేరు చెయ్యాలనిపించింది. వీరిగాడ్ని అడిగితే, వాడు నవ్వి –

"నీకు చాతకాదు పంతులూ, ఆది చాలా పదును, నీ చెయ్యో, వేలో ఎగిరిపోతుంది జాగ్రత్త!" అన్నాడు, తనకన్న ఏదో పెద్ద ఐనట్టు. అలా అనేసరికి తనకి పౌరుషం వచ్చి, "ఈమాత్రం ఎందుకు చాతకాదుదూ? చూడు, వేనూ కుడతాను..." అంటూ రెండో చెవ్వ కుట్టబోయి ఆరుతో వేలు గుచ్చుకున్నాడు. ఐనా ఎలాగో కుట్టి, "చూడు" అంటూ వాడి కాలికి తొడిగాడు. వాడు ఎగతాళిగా నవ్వి, తను వేసిన కుట్టు విప్పేసి, మళ్ళా కుడుతూ

"చెవ్వలు కుట్టడం అంటే మంత్రాలు సదవడం కాదు పంతులూ!" అన్నాడు. ఆ మాటకి తనకి కోపం వచ్చినా, వీరిగాడిలా తను కుట్టలేడనీ, అది నేర్పుతోనూ, అభ్యాసంతోనూ కుడివ పని అని అర్థమై, మాట్లాడకుండా, పీలికలై దుమ్ముకొట్టి వున్న వాడి చొక్కావంకా, తైల సంస్కారం లేని వాడి దుబ్బు గడ్డి లాటి జుట్టు వంక, వాడి





# మొసలిబాబు!

పాముల్ని పట్టే వారిని చూసి వుంటారు. మొసళ్ళనుపట్టే వారిని?

ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ ఇర్విన్ అనే అతడికి ఇదే వుద్యోగమట. దారి తప్పి వెళ్ళిన మొసళ్ళను ఇతడు రెండు చేతులతో ఎత్తిపట్టుకుని క్వీన్స్‌ల్యాండ్‌లోని ప్రత్యేక మొసళ్ళ వుద్యానవనంలో తెచ్చి వదులుతారు. ఈమధ్యనే స్టీవ్ న్యూయార్క్‌లో ఇలా ఒక మొసలిని మోసుకుని వెళుతున్నప్పుడు జనం విస్తుపోయి చూశారట! అక్కడి వాల్‌స్ట్రీట్ షేర్ బజారులో మాత్రమే మొసళ్ళుంటాయని నమ్మిన జనం అతడి వొడిలో వున్న మొసలిని చూసి ఆనందబాష్పాలు రాల్చారట! అది మొసలి కన్నీరు అయివుండదు!

కంబలి



# మృగనారి

ఏమిటది? ఈ సుందరిని కొయ్య పంజరంలో పెట్టి మృగాలయానికి రవాణా చేస్తున్నారా? అబ్బే అదేం కాదు. ఈ సుందరి స్వతహాగా తానే పంజరంలో కూర్చుని ప్రాణులను మనం ఇలా వుంచితే ఏమనిపిస్తుందో తెలియపరుస్తూ వుంది.

ఇంగ్లండ్‌లోని ఎస్సెక్స్‌లో నగరంలోని శేరోన్ మౌసేన్ ఈ విధంగా పంజరంలో కూర్చుని గొర్రెలను ఇలా రవాణా చేస్తే వాటికి ఎంత బాధగా వుంటుందని ప్రదర్శన జరిపింది. ఆమెకు ఎంతో మంది మద్దతు తెలిపారు.

—మంజూష

ఆకారంతో సంబంధంలేని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిఫలిస్తున్న వాడి ముఖంవంక చూస్తూ నిలబడ్డాడు. అలా, అతని కాలికి తన జోడు ఎక్కిస్తోంటేనే, తన ఖర్మకాలి, తన తాతగారి దగ్గర పౌరోహిత్యం నేర్చుకుంటున్న సాంబడు అటుగా సైకిల్‌పై వెడుతూ తనని చూసి, తను మాదిగ వీరిగాడితో అంటకాగి కూర్చుని చెప్పులు కుడుతున్నట్టు తాతకి పితూరీ చేరవేశాడు.

దాని ఫలితంగా ఛండశాసనుడైన తన తాత చేతిలో పలువుతాడు తన వంటిమీద శివతాండవం చేసింది. అంటరానివాడ్ని, వాడి పరికరాలనీ ముట్టుకున్నందుకు ప్రాయశ్చిత్తంగా కాలిన దర్భతో నాలిక మీద వాత పెట్టించుకోవడం, పది బక్కెట్లతో శిరస్నానం చేయాల్సిరావడమే కాక, మరెప్పుడూ అటువంటి అప్రాచ్యపు పనులు చేయనంటూ గుంజీలు తీయాల్సి వచ్చింది.

"వాళ్ళు చచ్చిన జంతువుల్ని ఊరి చివరికి ఈడ్చుకెళ్ళి, తోలు వలిచి చెప్పులు తయారుచేస్తారు. అది వాళ్ళ వృత్తి. ఆ పని మనం చెయ్యకూడదు. చచ్చిన జంతువుల్ని వాళ్ళు ముట్టుకుంటారు కాబట్టి వాళ్ళని మనం తాకకూడదు" వీపుమీద తట్లుకి కొబ్బరిమానె రాస్తూ చెప్పింది తల్లి.

"వాళ్ళని ముట్టుకోవడమే మైల అయితే, వాళ్ళు తయారుచేసిచ్చిన చెప్పుల్ని తొడుక్కోవడం మైల కాదామ్మా?"

తల్లి మాట్లాడలేదు.

"జోళ్ళు అందరికీ అవసరమే. మంత్రాలు ఎందుకు అవసరం?"

"తాతయ్యనడుగు" చెప్పింది తల్లి.

పలువుతాడు కళ్ళముందు నాట్యమాడి మౌనం వహించాడు.

తాత పౌరోహిత్యమే తమ కుటుంబానికాధారం. కొన్నాళ్ళక్రితం తండ్రి హఠాత్తుగా పోతే, తాత, మేనమామల ఇంటికి చేరాల్సివచ్చింది గత్యంతరం లేక. తను సెకండ్‌ఫారం చదువుతూండగా, చదువు మాన్పించి పౌరోహిత్యంలోకి దింపాలని చూశాడు మేనమామ. కానీ తాత, మేనమామల్లా పంచెకట్టి, కాలవగట్టుకెళ్ళి తద్దినాలు పెట్టించడం, అర్ధరాత్రిళ్ళు లేచి పెళ్ళిళ్ళు చేయించడానికి వెళ్ళడం, బియ్యం, కొబ్బరిచిప్పలు, మాగిన అరటిపళ్ళు, చిల్లర డబ్బులు పోగేసుకురావడం తనకెందుకో వెగటనిపించేది. నీట్‌గా క్రాఫ్ చేయించుకుని, పేంటు, షర్టు తొడిగి తన ఇంగ్లీషు మాష్టారిలా అవ్వాలని ఉబలాటపడేవాడు.

ఒకసారి సంతపేటలో చిన్న సర్కస్ కంపెనీ వాళ్ళు గుడారం వేసి ప్రదర్శనలు ఇస్తోంటే తమా స్నేహితులతో కల్సి స్కూల్ ఎగ్గొట్టి, తాతగారి బనీన్ జేబులోంచి బేడ దొంగిలించి సర్కస్‌కి వెళ్ళాడు. బేడ పెట్టి తను బెంచి టిక్కెట్ కొంటే, అణాపెట్టి నేల టికెట్ కొన్న స్నేహితుడొకడు తనవుద్దేశించి మిగతావాళ్ళతో –

"వీడికేంరా, మనలా కూలికెళ్ళి కష్టపడి సంపాదించాలా ఏమన్నానా? నాలుగు సంభావనలకెళ్ళి చేతులు చాస్తే నాలుగణాలు రాల్తాయి" అన్నాడు ఎగతాళిగా.

అది తనకి గుండెల్లో గునపంలా తాకింది. ఇంక ఛస్తే సంభావనలకెళ్ళకూడదనుకున్నాడు. తనూ కష్టపడి సంపాదించగలడని రుజువు చెయ్యడానికి, తన పాకెట్ మనీకోసం బ్రిడ్జి కుడుతున్న చోటికి కూలిపని చెయ్యటానికి – మట్టితట్టలు మొయ్యటానికి కూలి పనులకెళ్ళే స్నేహితులతో కలిసి వెళ్ళాడు. ఆడకూలీలకి, పిల్ల కూలీలకి రోజుకి రూపాయి కూలి. ఎన్ని సంభావనలకెళ్ళి సిగ్గు ఛంపుకుని అసహ్యంగా చేతులుచాస్తే రూపాయి సంపాదించగలడు? చీమల బారులా, క్రమశిక్షణ గల సైనికుల్లా ఎండలో చెమటలు కార్చుతూ మట్టి తట్టలు మోస్తున్న ఆడవాళ్ళనీ, పిల్లలనీ చూశాడు. ఎప్పుడూ మట్టి ముట్టుకోని తను బరువైన ఆ మట్టి తట్టలు మొయ్యగలడా అని అనుమానమొచ్చింది. కానీ తన అనుమానం తీరే అవకాశమే రాలేదు. తను సోమయాజులు గారి మనవడని తెలిసాకా వాళ్ళే పనివ్వలేదు. తను కూలిపని చెయ్యడానికి వెళ్ళాడన్న వార్త మాత్రం ఎలాగో తాత చెవిని పడనే పడింది. మళ్ళీ పలువుతాడు తన వంటిని ముద్దాడింది.

తాత నియంతృత్వానికి కినిసి ఇల్లొదిలి పారిపోయేడు. కానీ రెండోరోజునే మేనమామ వెదికి తనని ఇంటికి లాక్కెళ్ళాడు. తల్లి తనను పట్టుకుని వెక్కివెక్కి ఏడ్చింది. తాత మాటకి ఎదురు చెప్పవని ఒట్టేయించింది. తల్లి బాధ తమ దెబ్బలు తిన్నందుకో లేక తక్కువ కులాల వాళ్లతో కలిసి కూలీ పనికి వెళ్ళినందుకో తనకి అర్థం కాలేదు. అర్థమయిందల్లా ఒకటే – తను ఇతరుల్లా శారీరక శ్రమ చేసి సంపాదించడం నిషిద్ధం. శ్రమించకుండా సంభావనలకెళ్ళి చేతులు చాచడం తనకి వెగటు. అది తన దృష్టిలో యాచకత్వం. శారీరక శ్రమ ఎలా పరువు తక్కువైందో తన సందేహం తీర్చేవాళ్ళు లేరు. ఆరోజుతోనే తన ఏడో తరగతి చదువు అటకెక్కి, తాతగారి బియ్యం కొబ్బరి చిప్పల సంచీ తన చంకెక్కింది. తాత తనచేత బలవంతాన వల్లె వేయించే ఆ మంత్రాలకి అర్థం ఏమిటో, అసలు వాటికేమైనా అర్థం వుందో లేదో, తన తాతకైనా వాటి అర్థాలు తెలుసో లేదో తనకి తెలియదు. తాతని అడగటానికి భయం, అయిష్టత, జుగుప్స. పెళ్ళి మంత్రాలు, గర్భదాన మంత్రాలు, బారసాల మంత్రాలు, గృహప్రవేశ మంత్రాలు, దేవుళ్ళ వ్రత మంత్రాలు, తద్దినం మంత్రాలు, ఒకటేమిటి – ప్రపంచంలో ఎన్ని మంత్రాలున్నాయో వాటినన్నిటిని బట్టీపట్టడంతోనే తన బాల్యం, కౌమారం గడిచిపోయాయి.

తనకి ప్రతి విషయాన్నీ ప్రశ్నించి, తర్కించి, పూర్వాపరాలతో కూలంకషంగా తెలుసుకోవాలని వుండేది. తన బుర్రనిండా ఎన్నెన్నో సందేహాలు. తీర్చేవాళ్ళే కరువు. చచ్చిన వ్యక్తి పేరిట అతగాడి కొడుకు గోదానం చెయ్యకపోతే, ఆ చచ్చిన తండ్రి వైతరిణి అనే చీమూ, నెత్తురుతో ప్రవహించే నదిలో

పడిపోతాడని గోదానం పట్టే తన తాత చచ్చిన వాళ్ళ బంధువులతో అనడం ఎన్నోసార్లు అనడం తను విన్నాను. ఆ వైతరణిని చూసివచ్చిన వాళ్ళెవరు అని అడగాలని వుంటుంది. తన తాతలాటివాళ్ళకి గోదానం, భూదానం, సువర్ణదానం, వస్త్ర దానాలు చేస్తే వాళ్ళెన్ని పాపాలు చేసినా అవి కేన్సిలైపోయి స్వర్గానికెడతారా? అటువంటి సందేహాలు తన వృత్తిలో వున్నవాళ్ళకి రాకూడదేమో. జిజ్ఞాస తన వృత్తికి శత్రువు కాబోదు అనుకునేవాడు.

అలాగే ప్రతి వస్తువూ ఎలా తయారవుతుందో తెలుసుకోవాలని, చూడాలనీ, ఆ పని నేర్చుకోవాలని తనకి తగని కుతూహలం వుండేది. వడ్రంగుల చేతిలో కలప కుర్చీలు, మేజా బల్లలు, టీపాయ్‌లు వంటి సుందరమైన కళాకృతులుగా తయారవడం చూస్తూంటే తనకీ వడ్రంగం నేర్చుకోవాలనిపించేది. ఒకసారి వడ్రంగులెవరూ చూడకుండా చిన్న రంపం తీసుకుని చిన్న చెక్కముక్కని కాళ్ళమధ్య బిగించి కొయ్యబోయి, బొటనవేలు రంపంతో కోసుకున్నాడు. అప్పుడు కానీ ఎంత చిన్న పనికైనా ఎంత నైపుణ్యం, అలవాటు, కండరశక్తి కావాలో అర్థం కాలేదు.

కమ్మరి కొలుము దగ్గర కణకణలాడే బొగ్గుల్లో ఎర్రగా కాల్చిన ఇనుముని పెద్ద సమ్మెటతో కొట్టి సాగతీసి, గునపాలు, కొడవళ్ళు. ఇతర పరికరాలుగా తయారుచేయడాన్ని ఆసక్తిగా చూడడం తనకెంతో ఇష్టం. ఆ పెద్ద సమ్మెటని తను కాదు కదా తన తాత కూడా ఎత్తలేడనిపించింది. ఎర్రగా కాల్చిన ఇనుముని టెంపరెక్కించేటందుకు నీళ్ళలో ముంచి 'చుయ్'మనిపించడం, పెద్ద ఇనుప రింగుని పిడకలు పేర్చి కాల్చి బళ్ళ చక్రాలకి ఎక్కించడం చూస్తూంటే బలేగా అనిపించేది. వేడెక్కిన ఇనుముని పెద్ద సమ్మెటతో సాగకొట్టే ఆ ముసలతని కండలు, చెయ్యెత్తినవుడల్లా బలే డాన్స్ చేసేవి. శారీరక శ్రమ మనిషికి కండ పుష్టినీ, సుందరాకారాన్నీ ఇస్తుంది కాబోలు. ఆ ముసలతను వయసు పైబడ్డ భీముడిలా వుండేవాడు. ఏ శారీరక శ్రమా లేక బానపొట్టలతో వుండే తన తాత, మేనమామ గుర్తొచ్చేవారు. ఆ గునపాలు, కొడవళ్ళే లేకపోతే వ్యవసాయం చెయ్యడం, పంటలు పండించడం ఎంత కష్టం అనుకున్నవుడు ఎవరికైనా కమ్మరిని మించిన చుట్టం ఎవరుంటారనిపించేది.

కమ్మరి కొలుముకి ఎడమప్రక్క కొంచెం దూరంలో కుమ్మరి భూషయ్య తన కుమ్మరి సారెమీద కుండలు, అందమైన కూజాలు, డబ్బులు దాచుకునేందుకు పుట్టి పిడతలు తయారుచేసేచోట గంటల తరబడి నిలబడి వింతగా చూసేవాడు. కుమ్మరి చక్రం తిరుగుతూంటే, మెత్తని రేగడిమట్టి ముద్ద భూషయ్య చేతుల్లో విచిత్రమైన పోకడలు పోతూ, క్షణాల్లో సొగసైన ఆకారాలు సంతరించుకోవడం చాలా అద్భుతం అనిపించేది. ఆ కుండల్నీ, కూజాలనీ చూస్తుంటే తనకి సోషల్ పాఠాల్లో చదువుకున్న సింధు నాగరికత, మెసపొటేమియా నాగరికతలు గుర్తొచ్చేవి. కాలగర్భంలో కలిసిపోయిన ఆ మహా నాగరికతల గురించి తెలుసుకోవడానికి ఆధారాలు కుండ పెంకులే అన్న విషయం గుర్తొచ్చినవుడు కుమ్మరి భూషయ్య గొప్ప నాగరికతా నిర్మాతగా కనిపించేవాడు. తనకి అలా అందమైన కుండలు, కూజాలు చెయ్యాలనిపించేది. ఒకసారి ఎలాగో బిడియాన్ని చంపుకుని భూషయ్యతో 'కుండలు చెయ్యడం నాకు నేర్పుతావా?' అనడిగాడు. భూషయ్య పకాపకా నవ్వి –

"భలేవాడివి పంతులూ! కుండలు సెయ్యడమంటే మంత్రాలు సదవడమనుకున్నావేంటి? అయినా బాపన బిడ్డవి, మాలా మట్టి పిసుక్కునే ఖర్మ నీకేటి? నాలుగు లొల్లు మంత్రాలు సదివితే జేబులు నిండు తయ్యిగద మీకు, యెల్లెల్లు" అన్నాడు చక్కటి ఆకారాన్ని సంతరించుకున్న కూజా అడుగుని రేకు ముక్కతో నీట్‌గా కట్‌చేసి సారెమించి వేరుచేసి ప్రక్కన పెడుతూ. తను హతాశుడయ్యాడు. తను నోరు తెరిచి అడిగినందుకైనా తనచేత ఓ కూజా చేయించకూడదూ అనుకున్నాడు. చదువు లేకపోయినా భూషయ్యలాటి వాళ్ళ దగ్గర, వడ్రంగి సూరయ్య లాటివాళ్ళ దగ్గర ఎంతటి సృజనాత్మకత, నైపుణ్యం వున్నాయి అని ఆశ్చర్యపోయాడు. తన తాత, మేనమామ లాటివాళ్ళు, పండితులమనీ, విద్వాంసులమనీ చెప్పకునే వాళ్ళు ఆ నిరక్షరాస్యులైన శ్రమజీవులు తయారుచేసే ఏ ఒక్క వస్తువునీ కూడా తయారుచేయలేరని అర్థమైంది.

ఒకసారి రాజమండ్రిలో ఏటి గట్టున పెట్టిన ఎగ్జిబిషన్‌లో ఒరిస్సా కళాకారులు మట్టితో చేసి ప్రదర్శించిన అద్భుతమైన శిల్పాలు చూసి తన్మయుడైపోయాడు. వాటిని చూస్తుంటే తనని కదిలించేది, జీవితానికి ప్రేరణనిచ్చేది సౌందర్యం, సృజనాత్మకమైన సృష్టి అని అర్థమవసాగింది. సృజనాత్మకమైన ఏ కళ అయినా, పనైనా మనిషిని ఎంత ఎత్తులకి తీసుకుపోతుందో, ఎంతటి అలౌకికమైన ఆనందాన్నిస్తుందో గ్రహించాడు. సౌందర్య సృష్టితో సంబంధంలేని జీవితం ఎంత నిస్సారమైందో, అర్థవిహీనమైందో తన తాత, మేనమామల లాటి వాళ్ళ జీవితాలే, వాళ్ళ జీవన విధానాలే సాక్షి అని అర్థమైంది. ఆ ఒరిస్సా కళాకారులందరూ నిరక్షరాస్యులే! ఐనా వాళ్ళు మట్టితో సౌందర్యాన్ని సృష్టించడంలో ఎంతటి ప్రతిభావంతులు! తనకి ఆ కళాకారులతోపోయి, శిల్పాలు చెయ్యడం నేర్చుకోవాలని మనసు ఉరకలు వేసింది. కానీ అమ్మకిచ్చిన మాట, తాత చేతిలోని పలువుతాడు గుర్తొచ్చి కాళ్ళకి బ్రేకులు పడ్డాయి. సౌందర్యానికీ, సృజనాత్మకమైన సృష్టికీ అవకాశ లేని, అవి నిషేధించబడ్డ కులంలో పుట్టినందుకు మొదటిసారిగా చింతించాడు.

మానవ జీవితానికి ఏ వస్తువులూ, పరికరాలూ లేకపోతే రోజు గడవదో అటువంటి వస్తు సామాగ్రిని కండలు కరిగించి, చెమట, నెత్తురోడ్చి, తరతరాలుగా పోగుచేసుకున్న నైపుణ్యాన్ని వెచ్చించి


# NORTH INDIA TOURS

| | Frequency | Fare Rs |
|---|---|---|
| 1. Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi | Every Friday | * 2,500 |
| 2. Delhi-Badrinath-Kedarnath-Delhi | Every Mon/Fri | * 1,300 |
| 3. Delhi-Allahabad-Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 2,000 |
| 4. Delhi-Simla-Kulu-Manali-Chandigarh-Delhi | Every Friday | 2,000 |
| 5. Delhi-Agra-Ajmer-Pushkar-Delhi | Mon / Thu | 650 |
| 6. Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi | Tue / Fri | 400 |

**Fare includes Dormitory accommodation, Transport & Guide services.**
**• Veg.South Indian Meals will be served on tour at extra payment. We are running LTC Tours for Central Govt. employees in collaboration with ITDC. All Tours are by Super Deluxe Buses, starting from our New Delhi Office. Contact our Offices at Madras Ph: 564864, Bangalore Ph: 2262633, Hyderabad Ph: 227233 and Vizag Ph: 545565 for advance Reservations.** మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మించబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని " అమరావతి / సుప్రభాత్ " రెస్టారెంట్లలో లభించును.

## SOUTHERN TRAVELS/HOTEL SOUTHERN

Recognised by Dept. of Tourism, Govt. of India, New Delhi.

**ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ**

18/2, Arya Samaj Road,
W.E.A, Karol Bagh,
New Delhi - 110 005.
Ph.5739508, 5782932,5724085

No.10, Swarnalok Complex,
Near Apsara Theatre, Eluru Road,
Governorpet, Vijayawada -520 002
Ph: 62227,66624

SUVARNA

తయారుచేసేవారిని అభినందించడం, గౌరవించ డంపోయి, అటువంటి శ్రమజీవుల్ని, నిపుణులైన సృజనాత్మక కళాకారుల్ని – పనికొచ్చే దేనినీ సృష్టించడం చాతకాని తన తాత, మామ, సాంబడు లాటివాళ్ళు సాంఘికపరంగా తక్కువగా, హీనంగా, నీచంగా, అంటరానివారుగా పరిగణించడం అన హజంగాసామా, అన్యాయంగామా, రోత పుట్టించే దిగామ అనిపించింది. మనిషి పుట్టుక అతని చేతుల్లో లేని విషయం. మనిషి దేశకాలామబద్దుడు. ఏదో ఒక కాలంలో, ఏదోఒక దేవంలో తన ఇచ్ఛతో నిమిత్తం లేకుండా వుడతాడు. ఓ కులంలో వుట్టడం ఎలా గొప్ప విషయమో, మరో కులంలో వుట్టడం నీచమెలా అయిందో, ఈ తిర కాసుకర్థమేమిటో, దాన్నెవరు వివరించి చెప్పగలరో తనకు తెలియదు.

"ఎక్కువ తక్కువ కులాల్ని ఆ పరమాత్ముడే సృష్టించాడండీ బాబూ. పుణ్యం చేసుకుంటే బ్రాహ్మణ జన్మ లభ్యమవుతుందనీ, పాపకార్యాలు చేస్తే నీచయోనుల్లోనూ జన్మిస్తారని స్వయంగా ఆ గీతాచార్యుడే చెప్పాడు గదండీ. చేసుకు న్నవాళ్ళకి చేసుకున్నంత మహదేవ అవే మాట విన్లేదటండీ?..." అంటూ ఓసారి తన తాత ఎవరికో తత్వబోధ చేయడం విన్నాడు.

అది వింటే తవకి నవ్వొచ్చింది. కడుపులో తిప్పినట్టయింది. శ్రమజీవనం చేస్తూ సమాజం కోసం సంపదని ఉత్పత్తి చేసేవాళ్ళు పాపకార్యాలు చేసేవాళ్ళు, ఏ శ్రమా, ఏ ఉత్పత్తీ చేయనివాళ్ళు, ఉత్పత్తి ప్రక్రియలకు దూరంగా వుంటూనే ఆ ఉత్పత్తిని అనుభవించేవాళ్ళు పుణ్యాత్ములూనా? ఎక్కువ తక్కువల్ని, తారతమ్యాలని తనే సృష్టించావని చెప్పే వాడు దేవుడా? దేవుళ్ళక్కూడా తక్కువ బుద్ధులుంటాయి కాబోలనిపించింది.

స్కూల్లో చదివేటప్పుడు ప్రతిరోజూ గ్రౌండ్‌లో ప్రార్థన సమయంలో పిల్లలచేత – "ఈదేశం నా జన్మభూమి. ఈ గొప్ప దేశంలో పుట్టడం నాకు గర్వకారణం..." అంటూ ప్రతిజ్ఞ చెప్పించేవారు.

మనుషుల గుణాల్ని బట్టీ, తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు, వ్యక్తిత్వ విశేషాలను బట్టీ కాక, పుట్టిన కులాన్ని బట్టి గౌరవించడం కానీ, అగౌరవించడం కానీ చేసే దేశంలో పుట్టడం ఏరకంగా గర్వకారణమవుతుందో తవకి బోధపడేది కాదు. తన చిన్న సందేహాలని తీర్చలేని గురువులన్నా, పెద్దలన్నా తన మనసులో ఏమూలో అసహ్యం పేరుకుంది.

గోదావరి నదిపై కట్టిన బ్రిడ్జి నిర్మాణంలో ప్రమాదవశాత్తు ఎంతోమంది కూలీలు దుర్మరణం పాలయ్యారు. ఎంతోమంది వికలాంగులయ్యారు. ఆ బ్రిడ్జి ప్రారంభోత్సవం చూడటానికి తమా వెళ్ళాడు. ఆ మహానిర్మాణ కార్యక్రమంతో ఏమాత్రం సంబంధం లేని మహా నాయకుల పేర్లు పాలరాతి శిలాఫలకాలపై చోటుచేసుకున్నాయి. ప్రారంభోత్సవ మంత్రాలు చదివిన సిద్ధాంతి, తన తాతగారి లాటి



కమ్మరి కొలిమి పాకలో గాలి తిత్తులూదే పదిహేనేళ్ళ కమ్మరి కూతురు గ్రానైటు శిల్పం లాటి మనువుతో రామప్ప దేవాలయంలోని నాగి నిలా సౌందర్యానికి నిర్వచ నంలా కనిపించి తన మనసు పారేసుకున్నాడు.

వాళ్ళకి మిఠాయిలు, పట్టుపంచెలు, సంభావనలూ దక్కాయి. ఆ మహా నిర్మాణానికి నిర్మాతలైన కూలీలకి కన్నీళ్ళు దక్కాయి.

ఎక్కడో మరో దేశంలోని మనిషి చంద్రమండలం మీద అడుగుపెట్టాడని పేపర్లో చూశాడు. "ఆ, ఇదోగ ఒప్పేవిటండీ? ఈ రాకెట్లని తలదన్నే విమానాలు మన పురాణాల్లో ఎన్ని లేవు? కుబేరుడి పుష్పక విమానం గురించి మీరు విన్లేదా? దానికన్నా గొప్పవటండీ ఈ పిల్ల రాకెట్లు?" అంటూ దట్టంగా ముక్కుపొడుం పీలుస్తూ మనునబుతో చెప్తున్న మేనమామని చూస్తే తన మనసు సిగ్గుతో కుంచించుకుపోయింది.

ఒక్క వడ్లగింజని కూడా సృష్టించడం చెయ్యనివాళ్లు విమానాల గురించీ, రాకెట్ల గురించీ విమర్శించడం!

ఏరకమైన శ్రమ, సృజనాత్మక కార్యకలాపాలకీ చోటులేని కులంలో పుట్టిన తవకి ఈ భిన్న ఆలోచనా ప్రవాహాలెలా వచ్చాయో తనకి తెలిసేది కాదు. ఏమైతేనేం, తాత, మేనమామల కర్కశ నిరంకుశ పాదాల కింద తన జీవితం బియ్యం, కొబ్బరి చిప్పలు, చిల్లర డబ్బులు ఏరుకునే బ్రతుకై పోయింది.

తవకి రెండు పదులు నిండేసరికి, స్వతంత్రంగా పౌరోహిత్యం నిర్వహించే స్థాయి వచ్చేసరికి తవకి మేనమామ కూతురు సుబ్బుల్ని కట్టబెట్టేరు. సుబ్బులు నచ్చలేదని చెప్పే ధైర్యం తవకి లేదు. సుబ్బులు అందంగా వుండదు. లుబ్ధావధానుల్లాగ సంసార్లకి సౌందర్యంతో పనేమిటనే రకం తన తాత. కానీ ప్రతిచోట సౌందర్యాన్ని వెదికే తవ కళ్ళకి – కమ్మరి కొలిమిపాకలో గాలి తిత్తులూదే పదిహేనేళ్ళ కమ్మరి కూతురు గ్రానైటు శిల్పం లాటి మనువుతో, రామప్ప దేవాలయంలోని నాగినిలా, సౌందర్యానికి నిర్వచనంలా కనిపించి తవ మనసు పారేసుకున్నాడు. సమ్మెట ఎత్తి, కాల్చిన ఇనుముని బాదుతూ, ముసలి భీముడు వేసిన ఏదో జోకుకి ఆ పిల్ల విరగబడి నవ్వుతుంటే – ఆ నవ్వు అడవి నెమలి కేంకారంలా తవ గుండెని చుట్టేసింది. మనసు లేని తన దేహం నిరాసక్తంగా సుబ్బులి పరమైంది. సుబ్బుల్ని దగ్గరకి తీసుకున్నపుడు తవ ఊహల్లో వున్నది తవ గ్రానైటు సుందరే.

నదీ ప్రవాహాల్ని సైతం అదుపులో పెట్టగలిగే మనిషి అదుపులో పెట్టలేనిది కాలప్రవాహాన్నే కాబోలు. తమ చూస్తుండగానే వీరిగాడు అంచెలంచెలుగా ఎదిగిపోయాడు. గోదావరి మీద బ్రిడ్జి పూర్తవడంతో తవ ఊరు కాస్తా పెద్ద బిజినెస్ సెంటరై, ఆఫీసులు, కాలేజీలు, వ్యాపారాలు పెరగడం వీరిగాడికి మంచి మలుపునిచ్చింది. చెట్టు కింద చెప్పులు కుట్టడం మానేసి సెంటర్లో జోళ్ళ బడ్డీ పెట్టాడు. కొత్త డిజైన్లతో, ఫాషన్లతో జనాలకి కావలసిన విధంగా, ఆకర్షణీయంగా పాదరక్షలు చేయగలిగే అతని నైపుణ్యం, శ్రమ వట్టిపోలేదు. బడ్డీ పోయి చిన్న షాపు వెలసింది. ఆ చిన్న షాపు కూడా దినదిన ప్రవర్ధమానమై చివరికి మహావీర్ షూస్ షాపుగా నెంబర్ వన్ షాపయ్యింది. చింతచెట్టు క్రింద వీరిగాడు వీరయ్యగా ... పెద్ద ప్రొప్రయిటర్ వీరయ్యగా ఎదగడం మూడున్నర దశాబ్దాల కాలంలో తవ కళ్ళెదుటే జరిగింది. సృజనాత్మకత, శ్రమ జంటగా కాపురం చేస్తే ఫలితం ఎలా వుంటుందో తెలుసుకోవడానికి వీరయ్య జీవితమే మంచి ఉదాహరణ అనిపించింది.

తన జీవితంలో మాత్రం ఏమార్పూ లేదు. అదే గావంచా పంచె. అదే పాత సైకిలు. అవే సంచులు, అవే మంత్రాలు. కానీ తన సాటివాళ్ళు మాత్రం కాలానుగుణ్యంగా చాలా మారారు. లూనాల మీద, స్కూటర్ల మీద ఎక్కి, కళ్ళకి చలవ కళ్ళద్దాలు, చేతికి ఇంపోర్టెడ్ రిస్టువాచీలు తగిలించి, ప్రొద్దుటే హోటళ్లల్లో సుష్టుగా లాగించి, తర్వాతే తీరుబడిగా తద్దినం భోక్తలుగా వెళ్ళి యూనియన్ రేట్ల ప్రకారం

సంభావవలు వసూలు చేస్తున్నారు. వ్రతమంత్రాల కేసెట్ల దగ్గర్నుండీ తద్దినం మంత్రాల కేసెట్ల వరకూ అభివృద్ధి కన్పిస్తూనే వుంది.

తవ కొడుకుని మాత్రం ఈ రొంపిలోకి దింపలేదు. "కులవృత్తిని కాలదన్నుకున్నందుకు అడుక్కుతివవలసిందేరా అప్రాచ్యవు వెధవల్లారా!..." అంటూ పక్షవాతంతో మంచానపడ్డ తాత అరుస్తూ, శపిస్తూనే వున్నాడు. ఆయవ చేతులు స్వాధీనం తప్పాయి కానీ, లేకపోతే తనని పలువు తాడుతో బాది పౌరోహిత్యంలోకి దింపినట్టే, తవ కొడుకునీ దింపేవాడేమో.

ఉత్తర దక్షిణాలు తోడులేని ఫస్ట్‌క్లాస్ డిగ్రీ వాలుగ్గిసుకోవడానికి కూడా పనికిరాదని తెలుసుకున్నాక, ఓరోజు శాస్త్రి తను మహావీర్ షావులో సేల్స్‌మెన్‌గా చేరావని చెప్పినవుడు, ఆ మాట తాత చెవిన పడకుండా తను జాగ్రత్తపడ్డాడు. వైదిక కుటుంబంలో పుట్టిన తవ మునిమనవడు మాదిగ వీరయ్య చెప్పల షావులో అందరి కాళ్ళు పట్టుకుని చెప్పలు తొడిగే ఉద్యోగం చేస్తున్నాడనే విషయాన్ని ఆ ముసలి సవాతన ఛాదస్తవు ప్రాణం జీర్ణించుకోలేదని తవకి తెలుసు. కానీ ఆ విషయం తవకి మాత్రం సంతోషాన్నే కలగజేసింది. ఏమీ శ్రమించకుండా, సమాజవు మూఢ నమ్మకాలనీ, మౌఢ్యాలనీ రెచ్చగొట్టి సొమ్ము చేసుకుని బ్రతికే తమలా కాకుండా, శ్రమమీద గౌరవం, అంకిత భావం గల వీరయ్య దగ్గర ఒద్దికగా ఆత్మగౌరవంతో ఉద్యోగం చేస్తున్న కొడుకుని చూసి గర్వించాడు. తవచేత స్పృశించబడటానికి కూడా అర్హత లేదని హీనంగా ఈసడించుకోబడ్డ వీరయ్య ఇవుడు పట్టభద్రుడైన తవ కొడుక్కి యజమాని! వీరయ్యకి సాంఘికపరంగా జరిగిన జరిగిన అవమానానికి ఇది చెల్లుచీటి అనిపించింది. అవుడవుడు సాయంకాలాలు అలా బజారుకి వీరయ్యషావు దగ్గరకి వెళ్ళి తవ కొడుకు బిజీగా శ్రమించడం చూసి సంతృప్తి చెందుతాడు. ఆ పని తవే చేస్తున్నట్టు భావించుకుంటాడు.

ఆలోచవల నుండి తేరుకుని ఇంటికి చేరేసరికి, గుమికూడి వున్న జనాన్ని చూసి జరిగింది అర్థమైంది.

మునలాయవ ద్వాదశ కార్యక్రమం ముగిసి ఎక్కడివాళ్ళక్కడికి చేరుకున్నారు. ఎప్పటిలాగే ప్రొద్దుటే సొంబడి కొడుకు లూనా మీద వచ్చాడు. వాడు తవ అసిస్టెంటు. ఆరోజు తవ ట్రూవులో ఎవరెవరు తద్దినాలు పెట్టించడానికి వెళ్ళాలో, ఎవరెవరు ఎక్కడెక్కడికి గృహ ప్రవేశాలు, వ్రతాలు చేయించడానికి వెళ్ళాలో ఏకరువు పెట్టాడు. రెడ్డిగారి లాడ్జి ప్రారంభోత్సవానికి తవ వెళ్ళాల్సి వుందని గుర్తుచేసి, బియ్యం, కొబ్బరి చిప్పల సంచులు తవ సైకిల్‌కి తగిలించాడు. సుబ్బులు కాఫీ గ్లాసుతో వచ్చింది. భరద్వాజ జంధ్యంతీసి చిలక్కొయ్యకి తగిలించి చొక్కా వేసుకుని, చెప్పలు తొడుక్కుని బయటకు నడిచాడు. సుబ్బులు విస్తుపోతూ చూసి ఎక్కడికని అడిగింది. భరద్వాజ సమాధానమివ్వకుండా వీధిలోకి వడిచాడు.

రాత్రంతా బిజినెస్ చేసి, బారెడు ప్రొద్దెక్కి లేచి, బద్ధకంగా ఆవులిస్తూ వళ్ళు విరుచుకుంటున్న వేశ్యలా వుంది అవుడవుడే తెరుచుకుంటున్న బజారు. ఎప్పుడూ నెమ్మదిగా సైకిల్ తొక్కే భరద్వాజ కాళ్ళు చాలా చురుగ్గా అడుగులు వేస్తున్నాయి. కమ్మరి కొలిమి దగ్గర ఆగాయి భరద్వాజ కాళ్ళు. తలవంచకపోతే, తలకి తగిలే పాకకాస్త ఇప్పుడు పెద్ద ఎత్తైన రేకుల షెడ్డయింది. ఎవరో దృఢమైన యువకుడు సమ్మెట పైకెత్తి ఎర్రగా కాలిన గునపం అంచుమీద కొడుతున్నాడు. సమ్మెట దెబ్బ పడినవుడల్లా ఖణేల్, ఖణేల్‌మని శబ్దంతో రేకుల షెడ్ ప్రతిధ్వనిస్తోంది. అలా చూస్తోంటే ఒక్కసారి భరద్వాజ గుండె లయతప్పింది. తోలుతిత్తుల స్థానంలో వున్న గాలిమర తిప్పుతోంది పదిహేనేళ్ళ పిల్ల. నేరేడుపండు రసంలో, పరికిణీ కచ్చాపోసి కట్టి, పోతపోసిన కంచు విగ్రహంలా వుంది. ఆ యువకుడేమన్నాడో కానీ, పకాపకా నవ్వుతోంది అడవి నెమళ్ళు అరచినట్టు! తవ గ్రానైట్ సుందరి కూతురు కాబోలు! ఆ పిల్లవంకే కళ్ళార్పకుండా పది నిమిషాలు అలాగే చూసి, కదిలి, చురుగ్గా నడవసాగాడు.

సినిమా హాళ్ళు, కూరల మార్కెట్ దాటి కుండలు పేర్చివున్న సందులోంచి విశాలంగా వున్న చోటికి వచ్చాడు. ఒకప్పుడు ఆ కుమ్మరి భూషయ్య వుండే చోటుని ఇప్పుడు షావులు ఆక్రమించడంతో ఊరి చివరకు మారాడు. ఇవుడు ఆ ఊరి చివరి ప్రాంతం కూడా బిజీ ప్రాంతం అయిపోయింది.

"ఏం పంతులుగారూ! మీరు పనిగట్టుకు రావాలా? కబురు చేస్తే కావలసిన కుండలు తీసుకుని నేనే వద్దును గదా" బిజీగా వున్న భూషయ్య కొడుకు శివయ్య చెప్పాడు పనిచేస్తూనే. మట్టి ముద్దలు పేర్చి వున్నాయి అతనికి కొంచెం దూరంగా.

భరద్వాజ మాట్లాడలేదు.

కుమ్మరి చక్రం మీద డాన్స్ చేస్తూ ఆకారం సంతరించుకుంటున్న మట్టిముద్ద మీదున్నాయి అతని చూపులు.

మధ్యమధ్యలో నీళ్ళతో చేతులు తడిచేసుకుంటూ, కూజా అంచులకి ఆకారం తీసుకొస్తున్నాడు శివయ్య తవ వేళ్ళని తమాషాగా సుతారంగా కదిలిస్తూ.

జవాబు రాకపోవడంతో తలెత్తి చూశాడు శివయ్య.

భరద్వాజ చేతుల్లో అవురూపంగా, శిశువుని పట్టుకున్నంత జాగ్రత్తగా పట్టుకున్న మట్టిముద్ద వుంది.

మృదువైన, మెత్తటి ఆ మట్టిస్పర్శ – చంటి బిడ్డకి తల్లి రొమ్ము స్పర్శలా, ప్రియుడికి ప్రియురాలి స్తవస్పర్శలా అనిర్వచనీయంగా వుంది.

"వాకు కుండలు చెయ్యడం వేర్పుతావా శివయ్యా?" అడిగాడు భరద్వాజ.


## తెలుగు భాషలో మొదటిసారిగా అందించబడుతున్న
# షేర్ మార్కెట్ కరస్పాండెన్స్ కోర్స్

- రాష్ట్రంలోనే తొలిసారిగా కరస్పాండెన్స్ ద్వారా తెలుగులో షేర్ మార్కెట్ కోర్స్‌లో శిక్షణ.
- అత్యంత సులభశైలిలో, అందరికీ అర్థమయ్యే రీతిలో అందించబడుతున్న కోర్సు.
- తీరిక సమయంలో గృహిణులు, విద్యార్థులు సైతం చేయదగిన కోర్స్. షేర్ మార్కెట్‌పై ఏ మాత్రం అవగాహన లేనివారికి కూడా ఉపయోగపడేరీతిలో మలచబడిన కోర్సు.
- షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఇకపై మీరు ఏ మాత్రం సంకోచించాల్సిన అవసరం లేకుండా అన్ని విషయాలను సమగ్రంగా అందిస్తున్న కోర్సు

**కోర్సు ఫీజు రూ. 150/-లు**

✎ షేర్ మార్కెట్ అంటే ఏమిటి ? ✎ ప్రైమరీ, సెకండరీ మార్కెట్స్ గురించి పూర్తి సమాచారం ✎ బుల్స్, బేర్స్, స్పెక్యులేషన్, పి. ఇ. రేషియో, బుక్ క్లోజర్ వంటి మార్కెట్ టర్మినాలజీ వివరాలు

✎ కంపెనీలను ఎంచుకొనే విధానం, ఎనలైజేషన్ పద్ధతులు.

✎ బ్రోకర్స్ ఎలా అప్రోచ్ అవ్వాలి. మొదలైన అక్షర లక్షల విలువచేసే సమాచారాన్ని కేవలం రూ. 150/-లుకే VPP పద్ధతి ద్వారా పొందండి. ఒక పోస్ట్‌కార్డు ద్వారా మీరు ఈ కోర్సు కావాలని తెలియజేస్తే VPP ద్వారా కోర్స్ మొత్తం ఒకేసారి పంపుతాము. పోస్ట్‌మేన్‌కు డబ్బు చెల్లించి కోర్స్ పొందగలరు.

WIDE-REACH

## భరత్ కమ్యూనికేషన్స్

31-4-29/A, గద్దె పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్, విజయవాడ - 4, ఫోన్ : 438211.